విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు
బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో
ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

సోమవారం, మార్చి 24 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 164




## టీటీడీ ఉక్కిరి బిక్కిరి

## తెలంగాణ నేతలు సిఫార్సు లేఖలు..

**తిరుమల :** తిరుమలలో కొలువు తీరిన శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించా లని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్య ంలో తొలి రోజే తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు వెల్లువెత్తాయి. ఆది వారం ఒక్క రోజే.. 90 మంది ప్రజా ప్రతిని ధులు ఈ సిఫార్సు లేఖలను జారీ చేశారు. తెలంగాణ నుంచి 180 మంది ప్రజాప్రతిని ధుల సిఫార్సు లేఖలు స్వీకరించేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వివరాలను నమో దు చేసింది.కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం తిరుమలలో శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖను టీటీడీ అనుమతించడం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని ఏపీ ప్రభుత్వానికి పలువురు తెలంగాణ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తర చూ విజ్ఞప్తి చేస్తున్నారు.వీరి విజ్ఞప్తిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సానుకూ లంగా స్పందించారు. దీంతో శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను స్వీకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను తీసుకుని టీటీడీ దర్శనం కల్పించనుంది. అంటే.. సోమవారం నుంచి ఈ పద్దతి అమల్లోకి రానుంది.అందు లోభాగంగా ఆదివారం అంటే.. మార్చి 23వ తేదీన తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు స్వీకరిస్తా మని టీటీడీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు ద్వారా మార్చి 24వ తేదీన స్వామి వారి దర్శనం చేసుకోవాలనుకునే వారు.. ఆ ముందు రోజే.. ఆ సిఫార్సు లేఖలను టీటీడీకి పంపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను వారంలో రెండు రోజులు మాత్రమే టీటీడీ అనుమతించనుం ది.ఆదివారం, సోమవారం సిఫార్సు లేఖలను తీసుకుని.. సోమ, మంగళవారాలు స్వామి వారి దర్శనం కల్పించనుంది. రూ.300 ప్రత్యేక దర్శనం విషయంలోనూ ఇదే రూలు వర్తిస్తుంది.తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలతో బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించనుంది. అది కూడా ఒక ప్రజా ప్రతినిధి ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతించనుంది. ఒక లేఖపై ఆరుగురికి మించకుండా శ్రీవారి దర్శనం కల్పించనుంది.

## ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

### సహాయక చర్యల్లో పురోగతి



**అచ్చంపేట :** దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ డీ-1, డీ-2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి-వాటరింగ్‌ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆ ర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు. సహాయక చర్యల్లో పురోగతి : టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కత్తిరించిన భాగాలను తొల గిస్తూ, వాటర్ జెట్ ద్వారా బురదను తొలగి స్తున్నారు. ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ప్రమాద ప్రదేశం వరకు విద్యుత్, వెంటిలేషన్ పునరు ద్ధరణ పూర్తయిందని జిల్లా కలెక్టర్ వెల్లడిం చారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులు, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.



### భద్రతా దళాల వాహనాన్ని పేల్చేసి..ఆపై కాల్పులు జరిపిన మావోయిస్టులు

**ఛత్తీస్‌గఢ్ :** బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరోసారి ఉగ్రరూ పం దాల్చారు. ఈ క్రమంలోనే పోలీసుల భద్రతా సిబ్బంధి వాహ నాన్ని మందు పాతరతో పేల్చే శారు. ఈ దాడిలో నలుగురు సైని కులకు తీవ్ర గాయాలు అయ్యా యి. గాయపడిన సైనికులను వెంటనే బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటన భూపాలపట్టణం జాతీయ రహదారిపై, గొర్ల నల్ల సమీపంలో చోటు చేసుకుంది. పేలుడు జరిగిన వెంటనే, మావో యిస్టులు సైనికులపై కాల్పులు జరిపారు. దీంతో ఆ ప్రాంతంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి.

### స్వాతంత్ర్య సమర వీరులకు సీఎం చంద్రబాబు నివాళి




**అమరావతి :** భారతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటలు చేసి.. యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివాస్ సందర్భంగా ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారి సంస్మృతికి నివాళులర్పిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

## దేశ జీడీపీకి, డీలిమిటేషన్ కు ఏం సంబంధం? బండి సంజయ్

**కరీంనగర్ -** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ' కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వ ర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అం జిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సం జయ్ హాజరై ప్రసంగించారుస్టాలిన్ ప్రభు త్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం




చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలి మిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టు కున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు.

### అమర వీరులకు

## ప్రధాని మోదీ నివాళి..



**న్యూఢిల్లీ :** భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు. వాళ్ల పేర్లు వింటే చాలు ప్రతి భార తీయుడి గుండె గర్వంతో నిండిపోతుంది. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే అర్పించారు. అలాంటి త్యాగమూర్తులను ఈ రోజు మన దేశం స్మరించుకుంటుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వేచ్ఛ, న్యాయ ం కోసం వారు నిర్భయంగా చేసిన కృషి మన ందరికీ స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఆ అమ రవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి ప్రధాని మోదీ ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు.. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. వీరి పేర్లు వింటేనే భారతీయుల రక్తం దేశభక్తితో ఉప్పొంగిపోతుంది. అలాంటి దేశభక్తులను ఉరి తీసిన రోజు నేడే. 23 మార్చి, 1931న అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం వారిని ఉరితీసింది. 17, డిసెంబర్ 1928న బ్రిటన్ అధికారి శాండర్స్‌ను హత్య చేయడం, పార్లమెంట్‌లో బాంబులు వేయడం వంటి కారణాలను చూపి ముగ్గురినీ ఉరితీశారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏటా ఆ రోజును అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్)గా జరుపుకుంటారు.భారతదేశ స్వాతం త్ర్య పోరాటం కేవలం రాజకీయ పోరాటంతోనే కాదు లక్షలాది మంది విప్లవకారుల ప్రాణ త్యాగాలతోనూ ముడిపడి ఉంది. ఎంతో మంది వీరులు నిస్సంకోచంగా, తృణప్రాయంగా భరత మాత కోసం ప్రాణాలను అర్పించారు. అలాగే భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు సైతం దేశ స్వేచ్ఛ కోసం సంతోషంగా ప్రాణాలను త్యాగం చేశారు. వారి ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర పోరాటం మరింతగా విజృంభించింది. వారిని ఉరితీశారని తెలుసుకున్న ప్రతి భారతీయుడూ కథం తొక్కాడు. లక్షలు, కోట్లుగా రోడ్లపైకి వచ్చి ఆందోళకు దిగారు. ఎట్టకేలకు బ్రిటీష్ సామ్రా జ్య మెడలు వంచి దేశానికి విముక్తి కల్పిం చారు. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల బలి దానం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసింది. భారత్ విముక్తికి బాటలు వేసింది.

### పోరాడి ఓడిన రాజస్తాన్.. తొలి మ్యాచ్‌లో

## హైదరాబాద్‌దే విజయం




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో క్రికెట్ ప్రేమికులకు అసలు సిసలైన క్రికెట్ మజా అందింది. ఇరు జట్ల బ్యాటర్లు బౌండరీల వర్షం కురిపించి అభిమానులను అలరించారు. హైదరాబాద్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ బ్యాటర్లు కూడా ధీటుగానే స్పందించారు. అయితే వారి పోరాటం సరిపోలేదు. దీంతో హైదరాబాద్ చేతిలో రాజస్తాన్ జట్టు 45 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్తాన్ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 4 సిక్స్‌లు, 9 ఫోర్లతో 100) మెరుపు శతకంతో తన సత్తా చాటాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేశాడు. ట్రావిస్ హెడ్ (31 బంతుల్లో 3 సిక్స్‌లు, 9 ఫోర్లతో 67) అద్భుత ఆరంభాన్ని అందించాడు. అందరూ సమష్టిగా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 279 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు అందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు.

అందరూ ఓవర్‌కు దాదాపు 10 పరుగులు ఇచ్చారు. తీక్షణ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. దేశ్‌పాండే మూడు వికెట్లు తీశాడు. సందీప్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.287 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు మంచి ఆరంభం దక్కలేదు. 50 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ధ్రువ్ జురెల్ (35 బంతుల్లో 6 సిక్స్‌లు, 5 ఫోర్లతో 70), సంజూ శాంసన్ (37 బంతుల్లో 4 సిక్స్‌లు, 7 ఫోర్లతో 66) విజయంపై ఆశలు రేకెత్తించారు. వారు అవుటైన తర్వాత విజయంపై ఆశలు సన్నగిల్లాయి. అయితే చివర్లో హెట్ మేయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబె (11 బంతుల్లో 34) పోరాడారు. కానీ అప్పటికే సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడంతో రాజస్తాన్ టీమ్‌కు ఓటమి తప్పలేదు. హైదరాబాద్ బౌలర్లలో హర్షల్ పటేల్, సిమర్జీత్ సింగ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. షమీ, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ తీశారు.



## కాంగ్రెస్ పెట్టే బాధలు భరించలేక అందరూ కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ ఏడులోకి అడుగుపెట్టబోతున్నదని, ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితి గురించి చెప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ మూలకు పోయి ఏ రైతును పలుకరించినా గుడ్లల్లకెల్లి నీళ్లు దిరుగుతున్నయని, బాధపడుతున్నరని చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండనని, ఇప్పుడు బతుకులు అన్యాయమై పోతున్నయని చెబుతున్నరని తెలిపారు.రైతులే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎవరిని పలుకరించినా బాధ వ్యక్తం చేస్తున్నరని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పెట్టే బాధలు చూసి ఇప్పుడు అందరికీ కేసీఆర్ గుర్తుకొస్తున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రాంరాం చెప్తరని కేసీఆర్ ముందే చెప్పారుని, అయినా వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెప్పినా ఓట్లేసింద్రని, ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రాజ్యమనే సంగతి మర్చిపోయినట్టున్నరని వ్యాఖ్యానించారు.ఒక్కటి మాత్రం వాస్తవమని ప్రజలకు ఏ కష్టమొచ్చినా, ఏ దుఃఖమొచ్చినా గుర్తుకొస్తున్నది కేసీఆరేనని కేటీఆర్ అన్నారు. ఆటోడ్రైవర్‌లు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని చెప్పారు. ఉద్యోగులు కేసీఆర్ పెంచిన జీతాలను యాదిజేసుకుంటున్నరని తెలిపారు. నిరుద్యోగులు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు తప్పైపోయిందని చెప్తున్నరని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతిబిడ్డ మళ్లీ ఓట్లు ఎప్పుడొస్తయా, గులాబీ జెండాకు ఎప్పుడు పట్టం కడుదామా అని ఎదురుచూస్తున్నరని చెప్పారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
సోమవారం, మార్చి 24 2025

# ఏడుపాయలలో భక్తుల సందడి



## చల్లగా చూడమ్మా దుర్గమ్మ తల్లి..



**పాపన్నపేట,మార్చి,23,మెదక్ టుడే న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఘన దుర్గ భవాని మాత సన్నిధిలో ఆదివారం పెద్ద ఎత్తున భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో సుధీర ప్రాంతాలనుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. వీరు మా%శీ%జీ రా నదిలోని వివిధ పాయల్లో పుణ్య స్నానాలు చేసి అమ్మవారిని దర్శించు కున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకువ ార్చనలు, తలనీలాలు , బోనాలు మొక్కలు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్ సిబ్బంది శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బత్తిని, నర్సింలు, రాజు, వరుణాచారి, తదితరులు ఏర్పాటు చేయగా వేదపండితులు శంకర శర్మ, పార్థివ శర్మ ,రాము శర్మ, నాగరాజు శర్మ తదితరులు పూజలు నిర్వహించారు, ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందో బస్త్ చర్యలు చేపట్టారు.

# ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్

# రామాయంపేట- మెదక్ బస్టాండ్స్ పరిశీలన

### మెదక్ టు రామాయంపేట సైకిల్ పై కలెక్టర్ పర్యటన



**మెదక్ మార్చి 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** స్వయంగా టికెట్ కొనుగోలు చేసి రామాయంపేట టు మెదక్ బస్సులోలి ప్రయాణించి మహాలక్ష్మి పథకం అమలు తీరు మహిళలని అడిగి తెలుసుకున్న కలెక్టర్ దంపతులు సింపుల్ సిటీకి మారుపేరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రామాయంపేట మెదక్ బస్టాండ్స్ ఆధునీకరణ పై పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి రామయంపేట బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్ చేరుకున్నారు.. రామాయంపేట బస్టాండ్ లో త్రాగునీరు, ప్రయాణికులు సేదతీరు బస్టాండ్ లో ఉన్న బెంచీలు, ఇతర వసతులను పరిశీలించారు. శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు. అనంతరం రామాయంపేట టు మెదక్ ఆర్టీసీ బస్సులో కలెక్టర్ దంపతులు ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారి సహకారంతో ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని చెప్పారు అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్ ను సందర్శించడం జరిగిందన్నారు.. మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలకు ఆర్టీసీ మహాలక్ష్మి పథకం సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని , సరిపడా బస్సులు ప్రయాణికులు కేటాయించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకే స్వయంగా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకి తిప్పిన ఎడల వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వాళ్ళవుతామని చెప్పారు. బస్టాండ్ లో తాగునీరు, పరిశుభ్రత , ప్రయాణికులకు సౌకర్యాలు బాగుగ ఉన్నాయని చెప్పారు. ఇంకా మెరుగైన సౌకర్యాలపై దృష్టి సారిస్తామని అన్నారు. మెదక్ బస్టాండ్ లో ఎక్స్ట్రా ప్లాట్ఫామ్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు, నూతన బస్సులు మెదక్ జిల్లాకు మంజూరయ్యే విధంగా నివేదికలు పంపించామని చెప్పారు. ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధి చేసే దిశగా సానుకూల ధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. మహిళా ప్రయాణికులకు ఎక్కువ బస్సులు కేటాయించి వారి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## డి హెచ్ పి ఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక


### జిల్లా ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్



**మెదక్ మార్చి 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్)మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం టిఎన్జీఓ భవన్ లో డి హెచ్ పి ఎస్ జిల్లా మూడో మహాసభలు ముగిశాయి.డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా బి. సంతోష, ఉపాధ్యక్షులు గా కిషన్, శ్రీనివాస్, ఎర్ర దాసు, లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్, సహాయ కార్యదర్శులు గా బిక్షపతి, వినయ్ లను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష, సంగమేశ్వర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన భూమిలేని దళితులందరికి భూమి ఇవ్వాలన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లో మౌళిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత కు వంద శాతం సబ్సిడీ పై రుణాలు మంజూరు చేసి ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు ప్రత్యేక వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు.వచ్చే నెల లో మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ లో తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెం టనే పరిష్కరించాలన్నారు. ఈ మహాసభల్లో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి నందం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, దినాకర్,డిహెచ్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా

## ఏడు అంబులెన్స్లను అందజేయడం జరిగింది



**మెదక్ మార్చి 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వారి జన్మదినం సందర్భంగా తన సొంత నిధులతో వారి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు ఏడు నూతన అంబులెన్సులు బహుమతిగా ఇవ్వడం జరిగింది. పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడడాలని ఎంతోమంది పేదలకు ఈ యొక్క అంబులెన్స్ ఉచిత సేవలు ఉపయోగపడతాయని, పేదల కష్టాలను తెలిసిన నాయకుడిగా అంబులెన్స్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు

## ఎస్ఎల్బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్.. సహాయక చర్యల్లో పురోగతి





**అచ్చంపేట :** దోమలపెంట ఎస్ఎల్బీసీటన్నెల్లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ డీ-1, డీ-2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి-వాటరింగ్ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు.టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కత్తిరించిన భాగాలను తొలగిస్తూ, వాటర్ జెట్ ద్వారా బురదను తొలగిస్తున్నారు. ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ప్రమాద ప్రదేశం వరకు విద్యుత్, వెంటిలేషన్ పునరుద్ధరణ పూర్తయిందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులు, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్డీఆర్ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, ఎస్డీఆర్ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పెట్టే బాధలు భరించలేక అందరూ కేసీఆర్ను గుర్తుచేసుకుంటున్నరు : కేటీఆర్



**హైదరాబాద్** బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ ఏడులోకి అడుగుపెట్టబోతున్నదని, ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితి గురించి చెప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ మూలకు పోయి ఏ రైతును పలుకరించినా గుడ్లల్లకెళ్లి నీళ్లు దిరుగుతున్నయని, బాధపడుతున్నరని చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండనని, ఇప్పుడు బతుకులు అన్యాయమై పోతున్నయని చెబుతున్నరని తెలిపారు.రైతులే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎవరిని పలుకరించినా బాధ వ్యక్తం చేస్తున్నరని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పెట్టే బాధలు చూసి ఇప్పుడు అందరికీ కేసీఆర్ గుర్తుకొస్తున్నరని అన్నారు. కాంగ్రెస్కు ఓటేస్తే రైతుబంధుకు రాంరాం చెప్తరని కేసీఆర్ ముందే చెప్పారుని, అయినా వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెప్పినా ఓట్లేసింద్రని, ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రాజ్యమనే సంగతి మర్చిపోయినట్టున్నరని వ్యాఖ్యానించారు.ఒక్కటి మాత్రం వాస్తవమని ప్రజలకు ఏ కష్టమొచ్చినా, ఏ దుఃఖమొచ్చినా గుర్తుకొస్తున్నది కేసీఆరేనని కేటీఆర్ అన్నారు. ఆటోడ్రైవర్లు కేసీఆర్ను గుర్తుచేసుకుంటున్నరని చెప్పారు. ఉద్యోగులు కేసీఆర్ పెంచిన జీతాలను యాదిజేసుకుంటున్నరని తెలిపారు. నిరుద్యోగులు కేసీఆర్ను గుర్తుచేసుకుంటున్నరని అన్నారు. కాంగ్రెస్కు ఓటేసినందుకు తప్పైపోయిందని చెప్తున్నరని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతిబిడ్డ మళ్లీ ఓట్లు ఎప్పుడొస్తయా, గులాబీ జెండాకు ఎప్పుడు పట్టం కడుదామా అని ఎదురుచూస్తున్నరని చెప్పారు.

## ఎప్సెట్ టెస్ట్ సెంటర్లు బ్లాక్.. ఒక్క హైదరాబాద్ మినహా ఎక్కడా సెంటర్లు కేటాయించలేని పరిస్థితి



**హైదరాబాద్, :** మీరు ఎప్సెట్కు కొత్తగా దరఖాస్తు చేస్తున్నారా..? రాష్ట్రంలో ఎక్కడివారైనా హైదరాబాద్కు పరుగెత్తాల్సిందే. ఆపసోపాలు పడుకుంటూ హైదరాబాద్లో పరీక్ష రాయాల్సిందే. ఎప్సెట్లోని 12 టెస్ట్ జోన్లను జేఎన్టీయూ అధికారులు బ్లాక్ చేశారు. ఈ 12 టెస్ట్ జోన్లల్లో సెంటర్ల సామర్థ్యం మేరకు దరఖాస్తులొచ్చాయి. దీంతో కొత్తగా దరఖాస్తు చేసే వారికి ఆయా టెస్ట్జోన్లల్లో సెంటర్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్నది. ఎప్సెట్కు కొత్తగా ఎవరు దరఖాస్తు చేసినా హైదరాబాద్లోనే సెంటర్లను కేటాయిస్తారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్సెట్లో సెంటర్ల కేటాయింపు సమస్యగా మారింది. జిల్లాల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో ఎప్సెట్ పరీక్షలు నిర్వహించే సెంటర్లు హౌజ్ఫుల్ అయ్యాయి. దీంతో శనివారం వరకు రాష్ట్రంలోని 12 టెస్ట్ జోన్లను జేఎన్టీయూ అధికారులు బ్లాక్ చేశారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసే వారికి ఈ టెస్ట్ జోన్లు అందుబాటులో లేకుండా చేశారు. ఈ జోన్లల్లో సెంటర్ల సామర్థ్యం తక్కువగా ఉండటం, ఇప్పటికే దరఖాస్తులు భారీగా రావడంతో ఆయా టెస్టు జోన్లను బ్లాక్చేశారు. తాజా సమాచారం ప్రకారం ఒక్క హైదరాబాద్ మినహా ఎక్కడా సెంటర్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్నది.సామర్థ్యం పెంపునకు ప్రయత్నాలు..టెస్ట్ జోన్లను బ్లాక్ చేయాల్సి రావడం, ఇంకా దరఖాస్తు చేసుకునే అవకాశముండటంతో టెస్ట్ సెంటర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఏప్రిల్ 4 వరకు ఎప్సెట్కు దరఖాస్తు చేసే అవకాశమున్నది. రూ. 250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9, రూ. 500తో ఏప్రిల్ 14, రూ. 2,500తో ఏప్రిల్ 18, రూ. 5వేలతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసే అవకాశమున్నది. పైగా ఇంటర్ వార్షిక పరీక్షలు ముగిశాయి. దీంతో దరఖాస్తులు పెరగనున్నాయి. సెంటర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు జేఎన్టీయూ అధికారులు ప్రయత్నిస్తున్నారు. శనివారం వరకు ఎప్సెట్కు 1,75,991 దరఖాస్తులొచ్చాయి. ఇంజినీరింగ్లో 1,27,758, అగ్రికల్చర్, ఫార్మసీకి 48,115, రెండింటికి హాజరయ్యేందుకు 118 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు.బ్లాక్ చేసిన ప్రాంతాలునర్సంపేట, హసన్పర్తి, హనుమకొండ, వరంగల్, నిజామాబాద్, ఆర్మూర్, ఆదిలాబాద్, నర్సాపూర్, సుల్తాన్పూర్, పటాన్చెరు, రుద్రారం, జగిత్యాల, కరీంనగర్, హుజురాబాద్, మంథని, సిద్దిపేట, నల్లగొండ, కోదాడ, సూర్యాపేట, ఖమ్మం, పాల్వంచ, సుజాతనగర్, సత్తుపల్లి, మహబూబ్నగర్.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**పాపన్నపేట,మార్చి,23, మెదక్ టుడే న్యూస్** విద్యుత్ షాక్ గురై ఒక రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్న పేట లో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్థుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన బట్టి బాలయ్య (60) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం కౌలు చేస్తున్న వ్యవసాయ పొలంలో నీ బోరు మోటారుకు సంబంధించిన స్టాటర్ చెడిపోవడంతో దాన్ని మరమ్మతు చేస్తున్న క్రమంలో షాక్కు గురయ్యాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడికి భార్య కిష్ట వ్వ, ముగ్గురు కుమారులు, మధు, రవి, ప్రభు, ఓ కూతురు ఉన్నారు.

## 20 ఏండ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు.. లంగర్హౌస్లో సంబురంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మొయినాబాద్, మార్చి23:** విద్యాలయాన్ని వదిలి ఇరవై ఏండ్లు పూర్తి చేసుకున్నారు. ఎవరికి వారు వ్యక్తిగత జీవితంలో ఉండిపోవడంతో విద్యార్థి దశనాటి మధుర జ్ఞాపకాలను ఆత్మీయంగా పంచుకోవడానికి ఒక వేదికను ఏర్పాటు చేసుకున్నారు. ఆ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని రోజంతా సంతోషంగా గడిపారు.హైదరాబాద్ లంగర్హౌస్లో గల విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి రెవెన్యూలో గల ఏ వ్యవసాయ క్షేత్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాఠశాలను వదిలి 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2004-05 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదిక మీద కలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బుద్దులు చెప్పిన గురువులను సైతం పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆహ్వానించి వారికి పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. గురువుల యోగ క్షేమాలు తెలుసుకోవడంతో పాటు విద్యార్థులు ఒకరిని ఒకరు తమ కుటుంబ పరిస్థితులు, వారి యోగ క్షేమాలను ఒకరికి ఒకరు చెప్పుకున్నారు.అనంతరం పాఠశాల చైర్మన్ దేవానంద్గౌడ్, ప్రిన్సిపల్ మాధవరెడ్డి, ఇతర ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భరత్రెడ్డి, జగదీష్ముదిరాజ్, చేతన్శర్మ, కృష్ణమూర్తి, వినయ్కుమార్, శ్రీలతరెడ్డి,అర్చనరెడ్డి, మల్లిఖార్జునరావు, అక్షితఅగర్వాల్, దీప్తి, దివ్యవాణిరెడ్డి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి బాలుడు మృతి



**పాపన్నపేట,మార్చి,23,మెదక్ టుడే న్యూస్:** ఒక బాలుడు ఈతకని వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేటలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మల్లంపేట గ్రామానికి చెందిన కురుమ దుర్గయ్య అనే 12 సంవత్సరాల బాలుడు. శనివారం సాయంత్రం స్థానికంగా ఉన్న రెడ్ల చెరువులోకి ఈతకని వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగిమృతి చెందాడు. ఆదివారం ఉదయం శవ మై నీటి తేలాడు ఈ విషయమై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఇది ఇలా ఉండగా మృతుడికి తండ్రి సాయిలు తల్లి మనమ్మతో పాటు చెల్లెలు రక్షిత ఉన్నారు.

మెదక్ టుడే
MEDAK TODAY
సోమవారం, మార్చి 24 2025

# భర్తను చంపేసి ప్రియుడితో వెళ్లిపోయి పోలీసులకు ఎలా దొరికింది



**హిమాచల్ ప్రదేశ్ :**దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన మర్చంట్ నేవీ మాజీ అధికారి సౌరభ్ రాజ్ పుత్ హత్య ఉదంతానికి సంబంధించిన పలు షాకింగ్ నిజాలు వెలుగు చూస్తున్నాయి. దారుణ హత్యకు పాల్పడి పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు వేసిన మాస్టర్ ప్లాన్ వారిని అడ్డంగా బుక్ చేసింది. భర్తకు నిద్ర మాత్రలు ఇచ్చి.. దారుణంగా హత్య చేసి.. ప్రియుడితో పారిపోయిన ముస్కాన్ పోలీసులకు ఎలా చిక్కింది? అన్న సందేహం వచ్చిందా? దీనికి సమాధానం ఇదే..ప్రియుడు సాహిల్ తో కలిసి భర్త సౌరభ్ కు నిద్రమాత్రలు ఇచ్చి.. మత్తులో కూరుకుపోయిన తర్వాత దారుణంగా హతమార్చటం.. శవాన్ని మాయం చేసేందుకు డెడ్ బాడీని ముక్కలుగా నరికి.. డ్రమ్ లో పెట్టి సిమెంట్ సీల్ వేయటం.. అనంతరం ప్రియుడితో కలిసి పారిపోవటం తెలిసిందే.అనంతరం వారు హిమాచల్ ప్రదేశ్ లోని కసోల్ లో ఒక లాడ్జి తీసుకున్నారు. అక్కడి వారికి తామిద్దరం భార్యభర్తలుగా చెప్పుకున్నారు. దాదాపు ఆరురోజుల పాటు ఒకే లాడ్జ్ లో ఉన్న వారుబయటకు రాకపోవటం.. ఒకవేళ పని వాళ్లు పని చేసేందుకు వెళ్లినా.. రోజువారీ నిర్వహణకు సంబంధించిన పని వారిని సైతం తమ గదిలోకి రానిచ్చేవారన్న పోలీసులు గుర్తించారు. అయితే.. ఇదంతా సదరు హోటల్ యజమాని పోలీసుల కంటే ముందుగా అనుమానించారు. ఎందుకంటే.. పెళ్లి చేసుకొని భార్యతో హాలీడే స్టాప్ కోసం వెళ్లిన వారు ఎవరైనా సరే.. తొలుత భర్త లేదంటే భార్య హోటల్ గదికే పరిమితం కావటం చాలా చాలా అరుదుగా వ్యవహరిస్తారని గుర్తించారు. ప్రియుడితో కలిసి భర్తను చంపేసిన అనంతరం.. కసోల్ లోని హోటల్ లో ఉన్న ఆర్నోజుల పాటు ఉన్న వేళలో ఎవరిని లోపలకు అనుమతించేవారు కాదని హోటల్ సిబ్బంది చెబుతున్నారు.రోజులో ఒక్కసారి మాత్రమే బయటకువెళ్లేవారని.. హోటల్ ను ఖాళీ చేసిన తర్వాత సిబ్బందితో మట్లాడిన సందర్భంలోనూ తాము మనాలీ నుంచి వచ్చామని.. యూపీకి వెళ్లనున్నట్లుగా పేర్కొన్నారు. సౌరభ్ హత్య కేసులో ముస్కాన్ కు పద్నాలుగు రోజుల రిమాండ్ ను విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఛార్జ్ షీట్ దాఖలు చేయటడాన్ని ప్రాధాన్యంగా తీసుకున్నామని.. త్వరలోనే విచారణను పూర్తి చేస్తామని చెబుతున్నారు పోలీసులు. నిజానికి భర్తను చంపి తెలివిగా పారిపోయినప్పటికి రోజుల తరబడి హోటల్లోనే ఉండిపోవటం వారిని పోలీసులకు దొరికేలా చేసిందన్న అభిప్రాయం వ్యక్తమ వుతోంది. మొత్తంగా కిరాతకంగా వ్యవహరించిన ముస్కాన్.. ఆమె ప్రియుడి ఇద్దరూ ఇప్పుడు జైలు ఊచల్ని లెక్కిస్తున్నారు.

# హైటెక్ రైల్వే స్టేషన్ పేరుకు తగ్గట్టే

**చర్లపల్లి :** ఐటీ హబ్ హైటెక్ సిటీకి కనెక్టివిటీ మరింత మెరుగుపడనుంది. ఇక్కడి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే చర్లపల్లి తరహాలో ఇప్పుడున్న వాటి కంటే అదనపు రైలు సర్వీసులు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.
అమృత్ భారత్ కింద తెలంగాణలో పలు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ సహా మలక్‌పేట్, మహబూబ్ నగర్, కామారెడ్డి, నిజామాబాద్, మల్కాజ్‌గిరి, ముదే?డ్, ఆదిలాబాద్, రామగుండం, కరీంనగర్.. వంటి స్టేషన్లు ఈ జాబితాలో ఉన్నాయి.మహబూబాబాద్, హైటెక్ సిటీ, హఫీజ్‌పేట్, జహీరాబాద్, తాండూరు, భద్రాచలం రోడ్, హుప్పుగూడ, యాదాద్రి, ఖాజీపేట్ జంక్షన్, మధిర.. వంటి రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తోంది రైల్వే మంత్రిత్వ శాఖ. మొదటి విడతలో ఆయా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే సికింద్రాబాద్, యాదాద్రి, బేగంపేట్ వంటి రైల్వే స్టేషన్ల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి కూడా. 718 కోట్ల రూపాయల వ్యయంతో సికింద్రాబాద్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. మూడు దశల్లో ఇవి పూర్తి కానున్నాయి. వచ్చే 40 సంవత్సరాల వరకు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్ తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మితం కానుంది.అదే క్రమంలో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులూ చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటివరకు 72 శాతం పనులు పూర్తయ్యాయి. స్టేషన్ ఎంట్రీ ర్యాంప్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లాంచ్ పనులు పూర్తయ్యాయి. స్టేషన్ భవన సముదాయం, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సర్కులేటింగ్ ఏరియా నిర్మాణం సాగుతోంది. 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మితం కానుంది.లిఫ్ట్, ఎస్కలేటర్ సైతం అందుబాటులోకి రానుందీ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో.




కాచిగూడ, సికింద్రాబాద్ తరహాలో ఎస్కలేటర్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకోనుంది. ప్లాట్‌ఫామ్ రీసర్ఫేసింగ్ పనులు కొనసాగుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను విడుదల చేశారు.

# జనసేన ఎమ్మెల్యేల రహస్య భేటీ ఇలా అయితే కష్టం, తేల్చండి

**అమరావతి :**ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుం టున్నాయి. కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక పాత్ర పోషి స్తోంది. ముగ్గురు మంత్రులు జనసేన నుంచి బాధ్యతలు నిర్వహి స్తున్నారు. తాజా గా ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు త్వరలో మంత్రి కానున్నారు. ఇదే సమయంలో జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రహస్య భేటీ అయ్యారనే ప్రచారం కూటమి పార్టీల్లో సంచలనంగా మారింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పరిస్థితులు.. తమ మాట చెల్లుబాటు పైనే ప్రధానంగా చర్చ చేసినట్లు సమాచారం. కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.రహస్య భేటీలోఇటీవలే ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముగిసాయి. ఇటు, జనసేన ఎమ్మెల్యేలు విజయవాడలోని ఒక హోటల్ లో రహస్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి నాదెండ్ల మనో హర్ సైతం హాజరయ్యారని సమాచారం. మొత్తం 21 మంది ఎమ్మెల్యేల్లో మంత్రులుగా ఉన్న ముగ్గురు మినహా మిగిలిన 18 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తాము ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి వివరించారు. అధికారులు తమ మాట వినడం లేదన్న ధోరణిలో మెజారిటీ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రతి పనికి జనసేన మంత్రుల దగ్గరకు వెళ్లాల్సి వస్తోందని మనోహర్ కు వివరించినట్లుగా తెలుస్తోంది. తమ నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్ ల మాటకే ప్రాధాన్యత దక్కుత ◌ుందని వాపోయినట్లు చెబుతున్నారు.ఎందుకీ పరిస్థితిడిప్యూటీ సీఎంగా పవన్, మంత్రులుగా ఉన్న మనోహర్ .. దుర్గేశ్ నియోజకవర్గాల్లో మాత్రం వారి మాట చెల్లుబాటు అవుతుందని చెప్పుకొచ్చారు. తమ నియోజకవర్గాల్లో అధికారులకు ఏం చెప్పినా పట్టించుకోవటం లేదని మొర పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కందుల దుర్గేశ్ నియోజకవర్గంలోనూ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని కొందరు ఎమ్మెల్యేలు ప్రస్తావించినట్లు సమాచారం. తాము నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నా.. పనులు అవ్వటం కోసం ముగ్గురు మంత్రుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇదే రకంగా భవిష్యత్ లోనూ కొనసాగితే నియోజకవర్గంలో తమకు విలువ లేకుండా పోతుందని.. పరిస్థితుల్లో మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం.పవన్ జోక్యం చేసుకోవాలిఇదే సమయంలో పార్టీ పరిస్థితులు.. ప్రజలతో మమేకం కావాల్సిన అంశాల పైన ప్రస్తావనకు వచ్చి నట్లు తెలుస్తోంది. టీడీపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో వారి మాటే అమలు చేస్తున్నారని.. తమ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని చెప్పుకొచ్చినట్లు సమాచారం. తమ నియోజకవర్గాల్లోనూ టీడీపీ ఇంచార్జ్ ల మాటే చెల్లుబాటు కావటంతో తాము ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నామని.. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులు డిప్యూటీ సీఎం పవన్ కు తెలిసేలా ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారని చెబుతున్నారు. కాగా, మీటింగ్ లో జరిగిన అంశాల పైన ఇప్పటికే పార్టీ అధినాయకత్వానికి సమాచారం ఉందనే వాదన ఉంది. కాగా, ఈ సమావేశం పైన జనసేన ఎమ్మెల్యేలు ఓపెన్ గా స్పందించటానికి నిరాకరిస్తున్నారు.

# హర్ట్ చేశారు అమిత్ షా ఆదుకుంటారు

**అమరావతి :** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు వ్యతిరేకంగా తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేపట్టిన ఉద్యమానికి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మద్దతు ఇవ్వాలని భావించారా? అందుకే- ఈ భేటీకి పార్టీ తరఫున ఎంపీని సైతం పంపించారా?.. అనే ప్రశ్నలకు అవుననే సమాధానమే వినిపిస్తోంది.2026 నాటికి జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలంటూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఉత్తరాదితో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా సంఖ్య తక్కువగా ఉండటం వల్ల ఆశించిన స్థాయిలో సీట్ల సంఖ్య పెరగవని ఇక్కడి ప్రభుత్వాలు భావిస్తోన్నాయి.దీనికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాయి. దీనికి నాయకత్వాన్ని వహిస్తోన్నారు స్టాలిన్. దక్షిణాది రాష్ట్రాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకుని రావడానికి కృషి చేస్తోన్నారు. ఇందులో భాగంగా దక్షిణాదిన బీజేపీ- మిత్రపక్షాలేతర ముఖ్యమంత్రులు, వివిధ పార్టీల అధినాయకులతో చెన్నైలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.
ఈ భేటీపై తాజాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి స్పందించారు. డీఎంకేకు అనుకూలంగా మాట్లాడారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల ఆందోళనను జాతీయ స్థాయిలో తీసుకెళ్లడానికి స్టాలిన్ చేస్తోన్న ప్రయత్నాలను ప్రశంసించారు.లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వ్యవహారంపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందడంలో అర్థం ఉందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో తాను ఆయా పార్టీలతో ఏకీభవిస్తోన్నానని చెప్పారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేయాలనుకోవడం సరికాదని, ఇది ఆందోళనకరమని, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు దెబ్బతీసినట్టవుతుందని అన్నారు.



ఈ విషయంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదుకుంటారనే ఆశాభావాన్ని ఆయన ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. దక్షిణాదిన ఏ రాష్ట్రం కూడా లోక్‌సభ నియోజకవర్గాలను కోల్పోదని, సీట్ల సంఖ్యలో న్యాయమైన పెరుగుదల ఉంటుందని అమిత్ షా ఇదివరకే చెప్పారని గుర్తు చేశారు. ఇది- వాస్తవ రూపం దాల్చుతుందని అభిప్రాయపడ్డారు.ఏపీలో 4.6, ఉత్తర ప్రదేశ్‌లో 14.7 శాతం మేర లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇలాంటి అసమానత ఉండకూడదని సాయిరెడ్డి పేర్కొన్నారు. డీలిమిటేషన్ తరువాత ఏర్పడే కొత్త లోక్‌సభలో ఇప్పుడున్న అదే శాతాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఏపీలో తగ్గించడం, యూపీలో పెంచడం సరికాదని చెప్పారు.
కోట్లాదిమంది ప్రజలు తమ తమ రాష్ట్రాల వెలుపల కూడా నివసిస్తోన్నారని, అలాంటి పరిస్థితుల్లో జనాభా దామాషా ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన శాస్త్రీయబద్ధంగా జరగకపోవచ్చని చెప్పారు. అసెంబ్లీ స్థానాల సంఖ్యను కూడా పెంచాల్సిన అవసరం ఉందంటూ బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ చేసిన సూచనలు సరైనవేనని అన్నారు.

# కర్ణాటక స్కూళ్లలో 'సెక్స్ ఎడ్యుకేషన్'



**కర్ణాటక :**కర్ణాటకలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రాథమి కోన్నత పాఠశాలలు, ఉన్నత స్థాయి విద్యాస ంస్థల్లో సెక్స్ ఎడ్యుకేషన్(లైంగిక విద్య)ను ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి మధు బంగారప్ప కీలక ప్రకటన చేశారు. నిజానికి ప్రస్తుతం ఎమ్మెల్యేలు, మంత్రులు కొందరు.. ప్రస్తుతం వలపు వల(హనీ ట్రాప్)లో చిక్కుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున అసెంబ్లీలో శు క్రవారం రగడ చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు చర్చ జరుగుతున్న సమయంలో అనూహ్యంగా సీఎం సిద్దరామయ్య సర్కారు లైంగిక విద్యపై కీలక ప్రకటన చేయడం గమనార్హం. మంత్రి ఏం చెప్పారు?మంత్రి మధు బంగారప్ప స్పందిస్తూ.. విద్యార్థులకు ఒక వయసు వచ్చిన తర్వాత.. వారి శరీర భాగాల గురించి.. లైంగికంగా వస్తున్న మార్పుల గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఉంటుందని పేర్కొన్నారు. అయితే.. దీనిని విద్యలో భాగం చేయడం ద్వారా.. వారికి శాస్త్రీయ విధానంలోనే నిపుణులతో సెక్స్ ఎడ్యుకేషన్ అందిస్తే.. వారికి, సమాజానికి కూడా మేలు చేస్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో 8 వ తరగతి నుంచి ఇంటర్ మీడియెట్ చదువుతున్న విద్యార్థులకు వారానికి రెండుసార్లు లైంగిక విద్యపై వైద్య నిపుణులతో క్లాసులు చెప్పించనున్నట్టు వివరించారు. తద్వారా.. విద్యార్థులకు శారీర భద్రత, అవగాహన రెండూ తెలుస్తాయని చెప్పారు.ఎందుకు?వాస్తవానికి గతంలోనూ అనేక రాష్ట్రాల్లో ఈ ప్రయత్నాలు జరిగాయి. సామాజిక ఉద్యమకారులు సైతం సెక్స్ ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించాలని సూచించారు. దీనికి కారణం.. విద్యార్థినులపై జరుగుతున్న అకృత్యాలు.. అమానుషాలే. విద్యార్థినులను శారీరక మార్పులపై అవగాహన కల్పించడంతోపాటు.. వారికి భద్రతను సమాజ పోకడను కూడా వివరిస్తారు. తద్వారా వారిని వారు రక్షించుకునే విదంగా అవగాహన ఏర్పడుతుందన్నది ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో సిద్దరామయ్య సర్కారు కూడా.. ఈ తరహా విద్యకు దారి తీసింది. అయితే.. దీనిని బీజేపీ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. విద్యను కలుషితం చేస్తున్నారని.. బీజేపీ మాజీ సీఎం ఒకరు వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం



**హైదరాబాద్ :**ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. గతంలో ఈ నెల 22లోగా స్పందించాలని ఇచ్చిన నోటీసు లపై స్పీకర్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో కోర్టు మరోసారి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. పార్టీ ఫిరాయింపుల అంశంపై ఈ నెల 25న సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. గతంలో ప్రభుత్వానికి, అసెంబ్లీ కార్యదర్శికి, 10 మంది ఎమ్మెల్యేలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. బీఆర్ఎస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై ఈ నెల 22 లోపు సమాధానం ఇవ్వాలని నోటీసులు పంపించగా.. నిర్ణీత గడువు ముగియడం వల్ల కోర్టు మరోసారి నోటీసులను జారి చేసింది.తెలంగాణలో ఇటీవల చోటుచేసుకున్న ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచిన 10 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ అంశం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు సమయం ఇవ్వాలన కాంగ్రెస్ కోరుతుండగా.. ఈ కేసుపై న్యాయస్థానాల తీర్పులను గౌరవిస్తామని బీజేపీ స్పష్టం చేసింది. ఈ కేసులో సరో న్నత న్యాయస్థానంలో తుది నిర్ణయం ఎలా వస్తుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ ఫిరా యింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే.. రాష్ట్రంలో ఉపఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుంది.

# తిరుమలలో తెలంగాణ సిఫారసు లేఖల అమలుకు ముహూర్తం పెట్టేశారు



**తిరుమల :**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 64,170 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 26,821 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.98 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.
తెలంగాణకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు అందజేసే సిఫారసు లేఖలను అమలు చేయడానికి ముహూర్తం ఖరారు అయింది. వాళ్లు పంపించే సిఫారసు లేఖలపై సోమవారం అంటే మార్చి 24వ తేదీ నుండి శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ అధికారులు నిర్ణయించారు.సాధారణంగా శ్రీవారి దర్శనానికి ఒక్క రోజు ముందు ఇలాంటి సిఫారసు లేఖలను టీటీడీ అధికారులు స్వీకరిస్తుంటారనే విషయం తెలిసిందే. అదే విధంగా సోమవారం నాటి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలపై శ్రీవారి దర్శన భాగ్యాన్నికల్పించడానికి నేడే వాటిని తీసుకుంటారు.ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈ నెల 30వ తేదీన శ్రీవిశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 25వ తేదీ మంగళవారం నాడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనున్న నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.ఫలితంగా- 25వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం 24వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను టీటీడీ అధికారులు స్వీకిరించరు. అలాగే ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనం కోసం ఆదివారం ఏపీకి చెందిన ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫారసు లేఖలు ఇకపై శనివారం నాడే వాటిని తమకు అందజేయాల్సి ఉంటుందని టీటీడీ ఇదివరకే వెల్లడించింది.

# ఏపీ మీదుగా వెళ్లే ప్రత్యేక రైళ్లు




**సికింద్రాబాద్ :**వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుందీ సీజన్‌లో.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.తాజాగా దక్షిణ రైల్వే అధికారులు కూడా రంగంలోకి దిగారు. ఏపీ మీదుగా చెన్నై సెంట్రల్ నుంచి సంత్రాగచ్చికి పలు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుంచి ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.ఈ నెల 26వ తేదీ వరకు ప్రతి బుధ, శనివారాల్లో చెన్నై సెంట్రల్ నుంచి రాత్రి 11:45 నిమిషాలకు బయలుదేరే నంబర్ 06077 నంబర్ రైలు సోమ, శుక్రవారాల్లో ఉదయం 7:15 నిమిషాలకు సంత్రాగచ్చికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 28వ తేదీ వరకు ప్రతి సోమ, శు క్రవారాల్లో సంత్రాగచ్చి నుంచి బయలుదేరే నంబర్ 06078 చేరుకుంటుంది.

## ట్రంప్ కూతురుతో మామూలుగా ఉండదిక..




**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ (43) మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి ఆమె రాజకీయాల ద్వారా కాకుండా తన అద్భుతమైన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రాచీన సంప్రదాయ మార్షల్ ఆర్ట్ అయిన జియూ–జిత్సూ (జుజుత్సూ)లో ఆమె సాధించిన ప్రావీణ్యం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.ఇటీవల మియామీలోని ఓ వ్యాయామశాలలో ఇవాంక ట్రంప్ జుజుత్సూ నైపుణ్యాలను ప్రదర్శించారు. బ్లూ బెల్ట్ ధరించిన ఆమె తన ప్రత్యర్థులను క్షణాల్లో మట్టి కరిపించారు. ఆమె కనబరిచిన హస్త లాఘవం, వేగం అందరినీ ఇంప్రెస్ చేశాయి. ఇవాంక ట్రంప్ జుజుత్సూలో ఎంతటి బలం, క్రమశిక్షణ కలిగి ఉన్నారో ఈ వీడియో స్పష్టం చేస్తోంది.జుజుత్సూలో బ్లూ బెల్ట్ సాధించడం అంత సులువైన విషయం కాదు. దీని కోసం ఎంతో సాధన, అంకితభావం ఉండాలి. ఇవాంక ట్రంప్ నిత్యం ఈ మార్షల్ ఆర్ట్‌ను సాధన చేస్తారని తెలుస్తోంది. ఆమె శిక్షణ పొందుతున్న వీడియోను చూసిన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇవాంక ట్రంప్ ఆయనకు సీనియర్ సలహాదారుగా సేవలందించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటూ తన కుటుంబ బాధ్యతలకు, వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. తనకు లభించిన సమయాన్ని ఇలాంటి ఆసక్తికరమైన విషయాలపై వెచ్చిస్తూ తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు.ఒకప్పుడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇవాంక, ఇప్పుడు మార్షల్ ఆర్ట్స్ లోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు.

## కుప్పకూలిన 120 అడుగుల భారీ రథం..




**బెంగళూరు :**బెంగళూరు సమీపంలోని అనేకల్ తాలూకా హుస్కూరులో జరుగుతున్న ప్రసిద్ధ మద్దూరమ్మ జాతరలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం జాతరలో భాగంగా ఏర్పాటు చేసిన 120 అడుగుల భారీ రథం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.హుస్కూరులో ప్రతి సంవత్సరం మద్దూరమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల ప్రజలు తరలివస్తారు. జాతరలో భాగంగా భారీ రథాలను అలంకరించి ఊరేగించడం ఇక్కడి ఆచారం. ఈ సంవత్సరం కూడా జాతర కోసం గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఊరేగింపు కోసం నాలుగు రథాలను సిద్ధం చేశారు. ఈ రథాలను ట్రాక్టర్లు , ఎద్దుల సహాయంతో లాగడానికి సన్నాహాలు చేశారు.జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలిచే 120 అడుగుల ఎత్తైన రథాన్ని తాళ్ల సహాయంతో పైకి లేపుతుండగా ప్రమాదం జరిగింది. రథాన్ని పైకి లేపుతున్న సమయంలో తాళ్లపై పట్టు కోల్పోవడంతో అది ఒకవైపు ఒరిగిపోయింది. క్షణాల్లోనే భారీ శబ్దంతో రథం నేలపై కుప్పకూలింది. ఈ హఠాత్ పరిణామానికి భక్తులు ఒక్కసారిగా పరుగులు తీశారు.ఈ ఘటనలో ఒకరు చనిపోయారు. మరికొంతమందికి గాయాలయ్యాయి. రథం కూలిన సమయంలో దాని సమీపంలో ఎక్కువ మంది భక్తులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే, రథం కూలిన దృశ్యం అక్కడున్నవారిని తీవ్రంగా కలచివేసింది.ఏదైనా అపశకునం జరిగిందా? అని పూజారులు శాంతిపూజలు చేశారు.ఈ ఘటనపై స్థానిక అధికారులు స్పందించాల్సి ఉంది. రథం కూలడానికి గల కారణాలపై విచారణ జరిపే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ, మద్దూరమ్మ జాతరలో చోటుచేసుకున్న ఈ ఘటన భక్తులను కలవరపాటుకు గురిచేసింది.

## 16 ఏళ్ల వాడితో 30 ఏళ్ల కింద లైంగిక బంధం.. ఐస్ ల్యాండ్ మంత్రి రిజైన్



**యూరప్ :**పశ్చిమ దేశాల్లో చట్టాలు ఎంత కఠినంగా ఉంటాయో చెప్పే ఉదాహరణ ఇది.. ఎప్పుడో సాధారణ వ్యక్తిగా ఉన్నప్పుడు చేసిన తప్పు.. దేశ మంత్రి అయ్యాక కూడా వెంటాడుతుంది అనేందుకు సాక్ష్యం ఇది.. ఐస్ లాండ్.. ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలోని ద్వీప దేశం. అగ్ని పర్వతాలు బద్ధలయ్యే సందర్భంలో తప్ప పెద్దగా పేరు వినిపించని దేశం ఇది. తాజాగా ఈ దేశ ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. ఇది పురుష మంత్రి అయితే సమస్య కాకపోయేది..ఐస్ లాండ్.. అధికారిక నామం ది రిపబ్లిక్ ఆఫ్ ఐస్ లాండ్. యూరప్ లో జన సాంద్రత తక్కువగా ఉన్న దేశం. చురుకైన అగ్నిపర్వతాలు ఉండే దేశం ఇది. ఈ దేశ మహిళామంత్రి ఆస్టిల్డర్ లోవా థోర్స్‌డొట్టిర్.థోర్స్‌డొట్టిర్ 30 ఏళ్ల క్రితం అప్పటికి 16 ఏళ్లున్న బాలుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అతడితో ఓ బిడ్డకు కూడా జన్మనిచ్చింది. ఈ విషయమై తీవ్ర వివాదం చెలరేగడంతో ఆస్టిల్డర్ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.థోర్స్‌డొట్టిర్ ప్రస్తుత వయసు 58. ఆమె 28 ఏళ్ల వయసులో ఉండగా 16 ఏళ్ల బాలుడితో సంబంధం పెట్టుకున్నది. అయితే, ఇప్పుడు మంత్రి ఆమె విద్య, శిశు సంక్షేమ శాఖలను చూస్తుండడం గమనార్హం. 30 ఏళ్ల కిందట ఆమె
మతపరమైన వర్గానికి కౌన్సిలర్ గా ఉండగా.. తన కంటే 12 ఏళ్లు చిన్నవాడైన బాలుడితో సంబంధం పెట్టుకుంది. కొంతకాలం తర్వాత వీరికి బిడ్డ కూడా జన్మించాడు.కొడుకు పుట్టాక తనను ఆమె దూరం పెట్టిందని బాలుడు ఆరోపించాడు. 18 ఏళ్ల పాటు కుమారుడి సంరక్షణకు డబ్బు చెల్లించినట్లు చెప్పాడు. అయితే, ఆస్టిల్డర్ మమ్మల్ని కలవనివ్వలేదని తెలిపాడు.
కాగా, ఐస్‌లాండ్ చట్టాల ప్రకారం.. మైనర్ తో గురువు లేదా సంరక్షకులు వివాహేతర సంబంధం పెట్టుకోవడం నేరం. అలా చేసినవారికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, మంత్రి వ్యవహారాన్ని ఆమె బంధువు దేశ ప్రధానమంత్రికి చేరవేశారు. తాజా ఇంటర్వ్యూలో మంత్రి తప్పును అంగీకరించారు. విమర్శలు వెల్లువెత్తడంతో రాజీనామా చేశారు.

## న్యూమెక్సికోలో కాల్పుల కలకలం ముగ్గురు మృతి, 14 మందికి గాయాలు



**అమెరికా :**అమెరికాలో మరోసారి తుపాకీ సంస్కృతి విషాదాన్ని నింపింది. న్యూ మెక్సికో రాష్ట్రంలోని లాస్ క్రూసెస్ నగరంలో శనివారం జరిగిన సామూహిక కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నగరంలోని యంగ్ పార్క్ అనే సంగీత, వినోద వేదికలో ఒక కార్యక్రమం జరుగుతుండగా చోటుచేసుకుంది.లాస్ క్రూసెస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం యంగ్ పార్క్‌లో ఒక ఈవెంట్ జరుగుతుండగా ఒక్కసారిగా కాల్పుల శబ్దం వినిపించింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు ఈ ఘటనలో ఇద్దరు 19 ఏళ్ల యువకులు, ఒక 14 ఏళ్ల బాలుడు మృతి చెందారు.ఈ కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యక్ష సాక్షుల సమాచారాన్ని, ప్రజల సహాయాన్ని కోరుతున్నారు. ఘటనకు సంబంధించిన వీడియోలు లేదా ఫోటోలు ఉంటే పోలీసులకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.లాస్ క్రూసెస్ నగరం దక్షిణ న్యూ మెక్సికోలో రియో గ్రాండే నది వెంబడి చివాహువాన్ ఎడారి ప్రాంతంలో, యూఎస్–మెక్సికన్ సరిహద్దుకు ఉత్తరాన సుమారు 66 కిలోమీటర్ల దూరంలో ఉంది. మెక్సికోలో గతంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఆగ్నేయ మెక్సికోలోని విల్లాహెర్మోసా నగరంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు మరణించడం గమనార్హం.మరోసారి అమెరికాలో జరిగిన ఈ సామూహిక కాల్పుల ఘటన దేశంలో తుపాకీ నియంత్రణ చట్టాల ఆవశ్యకతను మరోసారి తెరపైకి తెచ్చింది.

## కన్నబాబుకు అసలు సిసలు పరీక్ష.. ఏం జరిగింది



**విశాఖ:**విశాఖలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు వైసీపీకి శరాఘాతంగా మారుతున్నాయి. ప్రస్తుతం విశాఖ కార్పొరేషన్‌లో వైసీపీ చక్రం తిప్పుతున్న విషయం తెలిసిందే. అయితే.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. స్థానిక సంస్థలపై ఆ పార్టీలు కన్నేశాయి. ఇది రాజకీయంగా సహజ ప్రక్రియే. దీనికి ఎవరిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎవరి రాజకీయం వారిది. అయితే.. ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేయాల్సిన బాధ్యత ఇవతలి పార్టీలపైనే ఉంటుంది. ఈ విషయంలో వైసీపీ చాలా వరకు నిద్రాణంలో ఉందన్న విషయం తెలిసిందే.ఇప్పటికే కర్నూలు సహా.. ఇతర స్థానిక సంస్థల్లో వైసీపీ బలం కోల్పోయింది. కొన్ని ఇప్పటికే టీడీపీ పరం అయిపోయాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు వైసీపీకి దన్నుగా ఉన్న విశాఖ నగర పాలక సంస్థను కూడా దక్కించుకునేందుకు టీడీపీ తన ప్రయత్నా లు తాను చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మేయర్ గోలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి పార్టీలు సిద్ధమయ్యాయి. దీనికి సంబంధించిన క్రతువును కూడా ముందుకు తీసుకువెళ్లాయి. ఆమెపై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ.. కలెక్టర్‌కు వినతి పత్రం కూడా సమర్పించారు.ఈ పరిణామాలు వైసీపీలో పెను కుదుపునకు దారితీస్తున్నాయి. గతంలో వైసీపీ ఉత్తరాంధ్ర ఇంచార్జ్‌గా ఉన్న వి. విజయసాయి రెడ్డి విశాఖ నగర పాలక సంస్థలో పాగా వేసేందుకు నానా తిప్పలు పడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆయన పాదయా త్ర కూడా చేసి విశాఖ వాసులను ఆకట్టుకున్నారు. ఇక, స్థానికంగా నాయకులను కూడా తనవైపు తిప్పుకొని మొత్తానికి టీడీపీకి బలమైన కంచుకోటగా ఉన్న విశాఖ కార్పొరేషన్‌లో వైసీపీ పాగా వేసేందుకు అవసరమైన అన్నీ చేశారు. సాధించారు. ఇప్పుడు అలాంటి చోట కూటమి పాగా వేసేందుకు ప్రయత్నాలుచేస్తోంది.ఇదిలావుంటే.. ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ ఇంచార్జ్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి, కాపు నాయకుడు కురసాల కన్నబాబుకు ఆదిలోనే ఈ ఎఫెక్ట్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉందన్న చర్చసాగుతోంది. ఆయన ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఒకే ఒక్కసారి ఇక్కడ మీటింగ్ పెట్టారు. ఇంతలోనే విశాఖ కార్పొరేషన్ రూపంలో పెను సమస్య కన్నబాబు మెడకు చుట్టుకుంది. ఇప్పుడు కూటమి పార్టీలు పెట్టిన అవిశ్వాసాన్ని ఎదుర్కొనడంతోపాటు.. మేయర్ పీఠాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. మరో ఏడాది పాటు సమయం ఉన్న నేపథ్యంలో కార్పొరేషన్‌లో వైసీపీ పట్టు చేజార్చుకోకుండా కూడా చూడాల్సిన బాధ్యత కన్నబాబుపైనే ఉండడం గమనార్హం. మరి ఆయన ఏం చేస్తారో చూడాలి.

## బీఆర్ఎస్-కాంగ్రెస్ బహిరంగ కాపురం కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ :**తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి రాష్ట్ర అధికార, ప్రతిపక్ష పార్టీలపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్–కాంగ్రెస్‌లు నిన్న మొన్నటి వరకు తెరచాటు కాపురం మాత్రమే చేశాయని అందరూ అనుకున్నారని.. ఇప్పుడు బహిరంగ కాపురం మొదలు పెట్టాయని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో వీరి సంగతి బట్టబయలు అయిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఏదో జరిగిపోతున్నట్టు ఈ రెండు పార్టీలూ మొసలి కన్నీరు కారుస్తున్నాయని వ్యాఖ్యానించారు.
తమ అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల మధ్య చర్చకు రాకుండా చేసుకునేందుకు డీఎంకే(తమిళనాడు అధికార పార్టీ) చేసిన ప్రయత్నంలో వీరంతా భాగస్వాములు అయ్యారని ఇతర పార్టీలపైనా కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ విషయానికి వస్తే.. బీఆర్ ఎస్, కాంగ్రెస్‌లు ఆది నుంచి చేతులు కలిపి రాజకీయాలుచేస్తున్నాయని.. బీజేపీ తరఫునమొదటి నుంచి తాము చెబుతున్నామన్నారు. ఇప్పుడు అది నిజమైందని వ్యాఖ్యానించారు.దేశంలో పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇంకా దృష్టి పెట్టలేదని కిషన్ రెడ్డి చెప్పారు. అయినా.. ఇప్పుడే ఏదో జరిగిపోతున్నట్టు ఆయా పార్టీలు శోకాలు పెడుతున్నాయని దుయ్యబట్టారు. డీలిమిటేషన్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వమే గతంలో తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు ఆ విధానాన్నే అనుసరించి.. పార్లమెంటు నియోజకవర్గాలను పునర్విభజించే అవకాశం ఉందని అయినా.. దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు.
పునర్విభజన చేసినా.. దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగబోదని కేంద్ర ప్రభుత్వం చెబుతు న్న విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఉద్ఘాటించారు. తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయని.. అక్కడి డీఎంకే నాయకులు దోచుకో–దాచుకో అన్నట్టుగా పాలన సాగిస్తున్నారని.. అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.
తమిళనాట కుటుంబ, కుంభకోణాల పాలన నిర్విఘ్నంగా జరుగుతోందని, దీనికి బీజేపీ అడ్డుకట్ట వేయనుందని అందుకే భయంతో ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ ఎస్ పార్టీ అధికారం కోసం తహతహలాడుతోందని దుయ్యబట్టారు.

## పోసాని విడుదల.. ఇక విడదల.. వైసీపీలో టెన్షన్



**గుంటూరు :**వైసీపీ నేతలను కేసులు వదలడం లేదు. విడతల వారీగా వంతుల వారీగా కేసులు, అరెస్టులతో ప్రభుత్వం ముప్పుతిప్పలు పెడుతోంది. సినీ నటుడు, వైసీపీ నేత పోసాని క్రిష్ణమురళి బెయిల్ పై విడుదలయ్యేరని సంతోషిస్తున్న లోపే వైసీపీకి ప్రభుత్వం మరో షాక్ ఇచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. మాజీ మంత్రితోపాటు ఐపీఎస్ అధికారి జాషువా, విడదల గోపి, పీఏ రామక్రిష్ణపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఏ క్షణమైనా మాజీ మంత్రిని అరెస్టు చేసే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతోంది.వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని యడ్లపాడు మండలంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి రూ. 2.20 కోట్లు వసూలు చేశారని మాజీ మంత్రి విడదల రజినిపై కేసు నమోదైంది. 2020లో ఈ ఉదంతం చోటుచేసుకోగా, గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన వెంటనే బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకుని తాజాగా ఏసీబీ కేసు నమోదుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత మాజీ మంత్రి రజినిపై కేసు నమోదుకు గవర్నర్ అనుమతి తీసుకున్న అధికారులు తాజాగా కేసు నమోదు చేశారు. తన నియోజకవర్గం పరిధిలో వ్యాపారం చేసుకోవా లంటే తనకు రూ. 5 కోట్లు ఇవ్వాల్సిందిగా అప్పట్లో మంత్రిగా ఉన్న రజిని బెదిరించారని బాధితుడు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాడు. అన్ని అనుమతులు ఉన్న తాను డబ్బులు ఎందుకు ఇవ్వాలని బాధితుడు ఎదురుతిరగగా, అప్పట్లో గుంటూరు విజిలెన్స్ ఎస్పీగా పనిచేసిన జాషువాను పంపి రూ. 50 కోట్ల అపరాధ రుసుం విధిస్తానని బెదిరించినట్లు ఫిర్యాదు చేశారు. జాషువా బెదిరింపులతో తాను రూ. 2 కోట్లు విడదల రజినికి, చెరో రూ.పది లక్షలు చొప్పున విడదల మరది గోపి, ఎస్పీ జాషువాకు ఇచ్చినట్టు బాధితుడు ఫిర్యాదు చేశారు. దీంతో అధికార దుర్వినియోగం, అవినీతి వ్యవహారాలపై మాజీ మంత్రి విడదల రజినితోపాటు ఐపీఎస్ అధికారి జాషువాలపై కేసులు నమోదయ్యాయి.

## అప్పుడు వైసీపీ.. ఇప్పుడు టీడీపీ.. పశ్చిమ పాలిటిక్స్ అంతే బ్రో



**గోదావరి జిల్లా :**పశ్చిమ గోదావరి జిల్లా పాలిటిక్స్ చాలా డిఫరెంట్ అనే పేరుంది. ఇక్కడ నాయకులు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే విమర్శలు చేసుకుంటారు. గెలుపు గుర్రం ఎవరు ఎక్కినా.. తర్వాత.. సర్దుకుపోతారు. ఇది ఆదిగా అనాదిగా వస్తున్న సంప్రదా యం. కక్ష పూరిత రాజకీయాలు.. కిరికిరి రాజకీయాలు ఇక్కడి నాయకులకు తెలియవు. అంతా సర్దుకుపోవడం మాత్రమే ఇక్కడి నాయకులు రాజకీయంగా అబ్బిన విద్య. అలానే.. ఇప్పుడు కూడా రాజకీయాలు సాగిస్తున్నారు. గతంలో వైసీపీ నాయకులు ఇప్పుడు టీడీపీ నాయకులు సేమ్ టు సేమ్ పాలిటిక్స్ చేస్తూ.. రక్తికట్టిస్తున్నారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని భీమవరంలో ఆక్వా, చేపల చెరువులకు ప్రసిద్ధి. ఎవరు అధికారంలో ఉంటే.. ఆ పార్టీ హవా ఇక్కడ సాగుతుంది. గతంలో వైసీపీ నాయకులు ఎక్కడపడితే అక్కడ చెరువు తవ్వేశారు. చివరకు జనావాసాలను కూడా ఆక్రమించారు. అయితే.. అప్పట్లో దీనిని రాజకీయం చేయాల్సిన టీడీపీ నాయకులు వారితో సర్దుకుపోయారన్న విమర్శలు వచ్చాయి. చివరకు ప్రజల్లో ఆగ్రహం, ఆవేదన రెండూ వచ్చినప్పుడు మాత్రమే ఇలాంటి తతంగాలు వెలుగు చూశాయి. ఇక, ఇప్పుడు టీడీపీ నేతల తీరు కూడా ఇలానే ఉంది.జిల్లాలో పలు చోట్ల నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారు. అనుమతి పొందినదాని కంటే ఎక్కువ విస్తీర్ణంలో తవ్వకాలు చేస్తున్నారు. కొన్నిచోట్ల అసలు అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. వీటిపై ప్రత్యర్థి పార్టీ వైసీపీ నాయకులు మౌనంగా ఉంటారు. గతంలో తమకు సహకరించారన్న కృత జ్ఞత కావొచ్చు.. లేదా.. భవిష్యత్తులో తమదీ ఇదే విధానం అనుకుని ఉండొచ్చు. దీంతో స్థానిక ప్రజలు, రైతులు ఆందోళనకు దిగి రోడ్డెక్కిన సందర్భాలే కనిపిస్తున్నాయి.ఇక, అధికారులు కూడా ఎవరు అధికారంలో ఉంటే వారికి వత్తాసు పలకడం షరా మామూలే.మత్స్యశాఖలో కొందరు ఎఫ్‌డీవోలు, క్షేత్రస్థాయిలో వీఆర్వోలు నేతలకు వంతపాడుతున్నారనేది జిల్లా ఎరిగిన సత్యం. కాళ్ల, భీమవరం, ఆకివీడు, ఉండి, పాలకోడేరు, వీరవాసరం, గణపవరం, అత్తిలి మండలాల్లో ఎక్కువగా, పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల ఈ తరహా తవ్వకాలు జరుగుతున్నాయి. వాస్తవానికి ఆక్వా చెరువులు తవ్వాలంటే తగిన అనుమతులు పొందడంతో పాటు జలవనరులు, నివాసాలకు నిర్దిష్ట దూరం పాటించాల్సి ఉంది. క్షేత్ర స్థాయిలో ఇవేమీ అమలు కావడం లేదు. అయినా.. ప్రశ్నించేందుకు ప్రతిపక్షం గమనార్హం.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..